## Tour of foreign Heads of Mission and their representatives to Hyderabad

December 09, 2020

## మిషన్ విదేశీ సారథులు మరియు వారి ప్రతినిధుల హైదరాబాద్ పర్యటన

డిసెంబర్ 09, 2020

1. మిషన్‌ల సారథులు మరియు వారి ప్రతినిధుల హైదరాబాద్ పర్యటనను 9 డిసెంబర్ 2020న విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ఏర్పాటు చేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీబీటీ) మరియు బయోటెక్నాలజీ ఇండస్ట్రీ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ఏసీ) సహకారంతో ఈ పర్యటనను నిర్వహించారు.

2. ప్రముఖ బయోటెక్నాలజీ కంపెనీలైన భారత్ బయోటెక్ మరియు 'బయోలాజికల్ ఈ'లకు చెందిన పరిశోధన, తయారీ కేంద్రాలను ఈ బృందం సందర్శించింది. ప్రస్తుతం జరుగుతున్న క్లినికల్ ట్రయల్స్‌తో సహా కోవిడ్-19 వ్యాక్సిన్ రూపకల్పనలో భారత్ దేశీయంగా చేస్తున్న ప్రయత్నాల గురించి వారికి వివరించారు. భారత్‌లోని పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్&డీ) కేంద్రాలు, తయారీ సామర్థ్యం, వ్యాక్సిన్ ఉత్పత్తి సహా ఔషధ రంగంలో విదేశీ భాగస్వామ్యాలు తదితర అంశాల గురించి ఈ సందర్భంగా ప్రధానంగా తెలియజేశారు.

3. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద వ్యాక్సిన్ తయారీదారుగా ఉన్న భారత్, కోవిడ్-19 వ్యాక్సిన్‌ల ఉత్పత్తి కోసం జరుగుతున్న ప్రపంచవ్యాప్త ప్రయత్నాలకు గణనీయంగా తన వంతు సహకారాన్ని అందించనుంది. మానవాళికి సేవ చేసే దృక్పథంతో, వ్యాక్సిన్ సంబంధ ప్రయత్నాల్లో ఆసక్తి కలిగిన అన్ని దేశాలతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు భారత్ కట్టుబడి ఉంది.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 09, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.